క్లుప్తంగా

ఐఈఆర్‌పీలను క్రమబద్ధీకరించాలి

మన్ననూర్: ప్రభుత్వ పాఠశాలల్లోని దివ్యాంగులకు సేవలందిస్తున్న ఐఈఆర్‌పీ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలి రాష్ట్ర ప్రత్యేక ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు మధని రాఘవేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం మన్ననూర్‌లోని అంబేడ్కర్ కూడలిలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. అన్ని అర్హతలు కలిగి ఉన్న వారిని గుర్తించి క్రమబద్ధీకరించాలని రాష్ట్ర నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని వివరించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

పెద్దకొత్తపల్లి: నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఏఓ రమేష్ హెచ్చరించారు. మండల కేంద్రంలో శనివారం మన గ్రోమోర్ ఎరువుల దుకాణంలో ఎరువుల డీలర్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు కొన్న ప్రతి రైతుకు రశీదులు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. స్టాక్ బోర్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. డీలర్లు, వ్యవసాయ విస్తరణాధికారి ముజీబ్ పాల్గొన్నారు.

శనేశ్వరుడికి ప్రత్యేక పూజలు



బిజినేపల్లి: మండలంలోని నందివడ్డెమాన్ గ్రామానికి చెందిన జైష్ఠ్యాదేవి సమేత శనేశ్వరుడికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనిదోష నివారణ కోసం తిలతైలాభిషేక పూజలు చేశారు. అనంతరం శివాలయంలో శివలింగాన్ని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నేడు కేటీఆర్ రాక



నాగర్ కర్నూల్: జిల్లా కేంద్రంలో కొల్లాపూర్ చౌరస్తా పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించే నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాట్లను పరిశీలించారు. నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటాం

అచ్చంపేట రూరల్: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి ఆదివారం పట్టణానికి వస్తున్న మాజీ మంత్రి కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటామని ఎస్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్ అన్నారు. శనివారం పట్టణంలో ఎస్‌ఎస్‌యూఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పది సంవత్సరాలలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. నాయకులు యశ్వంత్, లడ్డుయాదవ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ ప్రకటించాలి

తాడూరు: మెగా డీఎస్సీని తక్షణం ప్రభుత్వం విడుదల చేయాలని బీఎంపీ అంబేడ్కర్ సంఘం నాయకుడు విజయ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టెట్‌తో కూడిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగావకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జెట్టి చంద్రయ్య, రమేష్, గణేష్ తదితరులు ఉన్నారు.

డీఎఫ్ఓకు ఫిర్యాదు

మన్ననూర్: అటవీ ప్రాంతంలో అక్రమ మైనింగ్‌లు, అక్రమ ఇసుక తరలింపును అరికట్టాలని ఓయూ విద్యార్థి సంఘం నాయకుడు గన్నోజ్ రామ్మోహన్ డీఎఫ్ఓ రోహిత్ రెడ్డికి మన్ననూర్‌లోని ఎఫ్‌డీఓ కార్యాలయం ఆవరణలో శనివారం వినతి పత్రం అందజేశారు. పెద్దకొత్తపల్లి మండలం మారేడుదిన్నె గ్రామం పరిసర ప్రాంతాల్లో కొన్నేళ్లుగా కొందరు వ్యక్తులు రాత్రి సమయంలో అక్రమంగా మైనింగ్‌లు, ఇసుక తరలింపు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మైనింగ్‌తో పొల్యూషన్‌తో పాటూ అడవి జంతువులకు తీవ్ర ఆటంకాలు కలుగుతున్నాయని వివరించారు. అధికారులు ఈ దిశగా పర్యవేక్షణ చేసి అక్రమాలను అరికట్టి ప్రకృతిని కాపాడాలని కోరారు.

ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డికి సన్మానం

కల్వకుర్తిరూరల్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విజయం సాధించి మొదటి సారి కల్వకుర్తికి వచ్చిన ఏవీఎన్ రెడ్డిని బీజేపీ పట్టణ అధ్యక్షుడు నర్సింహ శనివారం సన్మానించారు. రాముడి చిత్రపటం, అయోధ్య ప్రసాదాన్ని ఏవీఎన్ రెడ్డి బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆచారికి అందజేశారు. కార్యక్రమంలో బంగారు శృతి, దుర్గా ప్రసాద్, చందు, రవిగౌడ్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం



కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు



కోలాటం ఆడుతున్న విద్యార్థులు

మన్ననూర్: అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవాలు మూడు రోజులు నుంచి అంగరంగవైభవంగా కొనసాగుతున్నాయి. చివరిరోజు శనివారం దేవతా మూర్తుల కల్యాణాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ వంశీకృష్ణ, అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ, జలంధర్‌రెడ్డి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. అనంతరం గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న జలంధర్‌రెడ్డిని ఎమ్మెల్యే దంపతులు అభినందించారు. గ్రామంలో కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేయించడం ఎంతో గొప్పవిషయమన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

జిల్లా స్థాయి అడుగల భజనలో 5 టీమ్‌లు, నియోజకవర్గం స్థాయి కోలాటం పోటీలలో 12 టీమ్‌లు పాల్గొన్నాయి. ఈ పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచిన భజన, కోలాటం గ్రూప్‌లను ఎంపిక చేసి వేరువేరుగా ప్రథమ బహుమతిగా రూ. 25,000, ద్వితీయ బహుమతి రూ. 15,000, తృతీయ బహుమతిగా రూ.10,000 అనూషా ప్రాజెక్టు ప్రైవేటు లిమిటెడ్ హైదరాబాద్‌కు చెందిన జలంధర్‌రెడ్డి అందజేశారు.

చర్యలు తీసుకుంటాం

బల్మూర్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో నిర్లక్ష్యం వహించి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఏ పీడీ చిన్న ఓబులేష్ తెలిపారు. శనివారం స్థానిక ఈజీఎస్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన బల్మూర్ మండల ఈజీఎస్ 13వ సామాజిక తనిఖీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు రూ.4,77,39,455 కోట్లతో చేపట్టిన 870 పనులకు సంబంధించి డీఆర్‌పీల నివేదికల పత్రాలను పరిశీలించారు. చెన్నారం, అంబగిరి, గట్టుతుమ్మెన్, బాణాల, తదితర గ్రామ పంచాయతీల్లో ఉపాధి పనుల్లో కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్‌అసిస్టెంట్లు పూర్తిగా నిర్లక్ష్యం వహించి ఎంబీబుక్‌లలో ఎంపీడీఓ సంతకాలు లేకుండానే నిధులు డ్రా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో జరిగిన ఉపాధి పనుల్లో రూ.23,223 వేలు రికవరీలు, రూ.62 వేల



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ చిన్న ఓబులేష్

ఫెనాల్టీలు విధించినట్లు పీడీ వెల్లడించారు. ఇంక పూర్తి నివేదికను పరిశీలించి క్వాలిటీ కంట్రోల్ అధికారుల నివేదికల అనంతరం పనుల్లో అవకతవకలకు పాల్పడిన సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఏపీడీ శ్రీనివాసులు, ఏపీఓ రాజు, సోషల్ ఆడిట్ సూపర్‌వైజర్ నసిరోద్దిన్, ఎంపీడీఓ భాస్కర్, ఏపీఓ సువర్ణ, ఎస్‌ఆర్‌పీ పాండురగయ్య, ఆయా గ్రామాల కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన



హాజరైన అధికారులు, అధ్యాపకులు

కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఓటు హక్కుపై అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. సదస్సులో డీపీఎం నర్సింహులు, ఏపీఎం తిరుపతయ్యతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్‌లు మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ప్రోగ్రాం కన్వీనర్ వెంకటయ్య, అధ్యాపకులు స్వామిసాగర్, శివుడు, సోఫీ, జగన్నాథం, కవిత తదితరులున్నారు.

నోటుకు ఓటును అమ్ముకోవద్దు..

కల్వకుర్తిరూరల్: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసే ఓటర్లు నోటుకు ఓట్లను అమ్ముకోవద్దని స్వామి వివేకానంద సేవాబృందం అధ్యక్షుడు శివకుమార్ కోరారు. శనివారం స్వామివివేకానంద సేవా బృందం నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. చింటు, హర్షిత్, సాయి పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



తాడూరు ఐతోలు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులైన విద్యార్థులు

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లాలోని పలు మండలాల్లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కుమ్మెర జెడ్పీహెచ్ఎస్, తాడూరు మండలం ఐతోలు ఉన్నత పాఠశాల, పట్టణంలోని కోర్టు సమీపంలో గల జీయూపీఎస్ పాఠశాల, శ్రీవాణి విద్యానిలయం, పెద్దకొత్తపల్లి మండలంలోని చెన్నపురావుపల్లి, కల్వకోలు ప్రాథమిక పాఠశాల, వెల్దండ మండలం పెద్దాపూర్ జెడ్పీహెచ్ఎస్, తెలకపల్లిలోని సిద్ధార్థ మోడల్ పాఠశాలలో కేకేరెడ్డి పాఠశాల, అచ్చంపేట మండలం జీఎస్‌ఆర్ ఆదిత్య పాఠశాల, కోడేరు



పెద్దకొత్తపల్లి చెన్నపురావుపల్లి పాఠశాలలో

మండలం తీగలపల్లి గ్లోబల్ పాఠశాల, కోడేరు హరిజనవాడ పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించారు. తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి



ధర్నా నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చెల్లించాలని స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకుడు ఎం శ్రీనివాసులు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు నిరసన తెలుపుతుంటే వారికి తూటాలు పేల్చడం దారుణమన్నారు. ఉద్యమాన్ని అణచడానికి పారామిలటరీ దళాలను మోహరించి రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బాల్‌రెడ్డి, పాదిల రామయ్య, రాజ్‌కుమార్, తారాసింగ్, వెంకటేష్, ఆంజనేయులు, సైదులు, వెంకటస్వామి, లక్ష్మయ్య, నర్సింహ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలి

కల్వకుర్తిరూరల్: మండలంలోని ఎల్లికట్ట, బెక్కెర, తుర్కలపల్లి గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో నిర్మించిన సీసీ రోడ్డు పనులను శనివారం పంచాయతీరాజ్ డీఈ దుర్గా ప్రసాద్ పరిశీలించారు. ఎల్లికట్టలో రూ.65 లక్షలు, బెక్కెరలో రూ.15 లక్షలు, తుర్కలపల్లిలో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. పనుల నాణ్యతను కొలతలను దుర్గా ప్రసాద్ పరిశీలించారు. రాకేష్, పాండురంగారెడ్డి, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వెల్దండ: నాణ్యతగా సీసీరోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని పంచాయతీరాజ్ ఏఈ మహేందర్ పేర్కొన్నారు. మండలంలోని పెద్దాపూర్, తుంకిబండతండా, శంకర్‌తండాలో సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దాపూర్‌లో రూ.45 లక్షలు, తుంకిబండతండాలో రూ.10 లక్షలు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. అనంతరం సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, కిసాన్‌సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, నాయకులు శేఖర్, రామస్వామి, రాజు, పాండునాయక్, పంతునాయక్ తదితరులు ఉన్నారు.

తాడూరు: మంలంలోని పాపగల్‌లో శనివారం సీసీ రోడ్డు పనులను మాజీ సర్పంచ్ నారాయణ, ఉపసర్పంచ్ రమేష్‌లు ప్రారంభించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో రూ.15 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.

బడ్జెట్‌కు ఆమోదం



కల్వకుర్తి: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం బడ్జెట్ ప్రత్యేక సమావేశాన్ని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ హాజరయ్యారు. సమావేశంలో పట్టణంలో రాబోయే ఆర్థిక సంవత్సరానికి నిర్వహించే అభివృద్ధి పనులకు నిధులు కేటాయించారు. గత సంవత్సరం ఆదాయం, ఖర్చులపై కౌన్సిల్‌లో చర్చించారు. 2024–25 అంచనాలు ఆదాయం దాదాపుగా రూ.26.52 కోట్లు, వ్యయం రూ.26.23 కోట్లు అంచనా వేశారు. పాలకవర్గం, కౌన్సిలర్లు బడ్జెట్‌ను ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ అశ్రిత్‌కుమార్, వైస్ చైర్మన్ షాహెద్, చైర్మన్ సత్యం, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



వెల్దండ: మండలంలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన కేశమోని జంగయ్యగౌడ్ ఇటీవల మృతి చెందాడు. శనివారం నియోజకవర్గ గౌడ సంఘం ఆధ్వర్యంలో రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. నియోజకవర్గ గౌడ సంఘం నుంచి రూ.5 వేలు, మండల కమిటీ నుంచి రూ.5 వేలు, గ్రామ కమిటీ నుంచి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.15 వేల నగదు ఇచ్చారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు చుక్క అల్లాజీగౌడ్, మండల అధ్యక్షుడు మట్ట వెంకటయ్యగౌడ్, ఆంజనేయులుగౌడ్, నాయకులు మల్లేష్‌గౌడ్, నిరంజన్‌గౌడ్, రవికుమార్‌గౌడ్, మల్లయ్యగౌడ్, తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని ముకురాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బాలయ్య ఇటీవల మృతి చెందాడు. శనివారం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

తల్లి, కొడుకుపై కేసు నమోదు

బల్మూర్: భూ వివాదం ఘటనలో తల్లి, కొడుకుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ బాలరాజు శనివారం తెలిపారు. ఎస్‌ఐ వివరాల ప్రకారం మండలంలోని చెన్నారం గ్రామానికి చెందిన కాశన్నపై అతని తమ్ముడి భార్య లక్ష్మమ్మతో పాటు కుమారుడు సాయితేజలు రెండు రోజుల కిందట భూమి విషయంతో ఘర్షణ దాడి చేశారు. శనివారం బాధితుడు కాశన్న ఫిర్యాదు మేరకు దాడిచేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ద్విచక్ర వాహనాలు ఢీ: ఒకరికి తీవ్రగాయాలు

వెల్దండ: మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ ఎదుట రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు అయ్యాయి. ఎస్‌ఐ రవి వివరాల ప్రకారం గాన్గట్టుతండాకు చెందిన పాండునాయక్ పోలీస్‌స్టేషన్ ఎదుట బైక్‌పై రోడ్డు దాటుతుండగా హైదరాబాదు నుంచి కల్వకుర్తి వైపు వెళ్తున్న మరో బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పాండునాయక్ తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ రవి తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

వెల్దండ: మండలంలోని తుంకిబండతండాలో శనివారం 25 కేవీఏ నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్టీ సెల్ జిల్లా కోకన్వీనర్ పాండునాయక్ మాట్లాడుతూ నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది లింగారెడ్డి, రామకృష్ణ, తండావాసులు తదితరులు ఉన్నారు.

ఓబీసీ అధికార ప్రతినిధిగా రాజు

తాడూరు: బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ విభాగం అధికార ప్రతినిధిగా రాజును నియమించింది. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం గుంతకోడూరు గ్రామ వాసికి గుర్తించడంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.



పెంట్లవెల్లిలో రథోత్సవం తిలకిస్తున్న భక్తులు

వైభవంగా వేంకటేశ్వర స్వామి రథోత్సవం

- ఆకట్టుకున్న కళాకారుల ఆటపాటలు

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని అలివేలుమంగ సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం మూడో రోజు స్వామివారి రథోత్సవాన్ని నిర్వహిస్తారు. రథాన్ని వివిధ రకాల పూలతో అలంకరించారు. ముందుగా స్వామివారి ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహించిన రథంపై ప్రతిష్ఠించారు. రథోత్సవాన్ని తిలకించడానికి వివిధ గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆలయ ట్రస్టు చైర్మన్ జంగం జీవన్ కుమార్, కులవృత్తులను పలువురు ప్రముఖులను, గ్రామపెద్దలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించి రథాన్ని ప్రారంభించారు. యువకులు రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు. ఈ సందర్భంగా గోవిందా నామ స్మరణ మార్మోగింది. రథం ముందు పలువురు కళాకారులు చెక్కభజన, కోలాటం, డప్పులు, డోలు సన్నాయి వాయిస్తూ ముందుకుసాగారు. దీంతో ఆలయ పరిసరాలు జనసంద్రంగా మారాయి. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ జంగం జీవన్‌కుమార్, మాజీ సర్పంచ్ సువర్ణ రామన్ గౌడ్, సురేందర్‌గౌడ్, మతిన్, కోట్ల సురేందర్, హనుమంతు, కుమార్, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంలో వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం సుప్రభాతసేవ, ప్రాతకాల పూజలు, నవగ్రహ పూజ, ఆరాధన, మహ మంగళహారతి, మంత్రపుష్పం పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు కొనసాగు తాయని ఆలయ అర్చకుడు రాఘవేంద్రశర్మ తెలిపారు.



తేరును లాగుతున్న యువకులు

6న కల్యాణోత్సవం

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో వెలసిన లక్ష్మీ పద్మావతి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మార్చి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ కల్వ మనోహర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 6న వేంకటేశ్వర స్వామి కల్యాణం నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

కందనూలు: జిల్లా కేంద్రంలో మాఘమాసం పౌర్ణమిని పురస్కరించుకొని సీతారామ స్వామి దేవాలయంలో శనివారం రమాసహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పౌర్ణమి రోజు వ్రతాలు ఆచరించడం ఎంతో పుణ్యప్రదమని అర్చకుడు వివరించారు. అనంతరం శివాలయంలో పరమశివుడిని భక్తులు దర్శించుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో రామాలయం ప్రధాన అర్చకులు కందాడై వరద రాజన్ అయ్యంగార్, అన్న ప్రసాద కమిటీ సభ్యులు అర్థం రవీందర్, గొల్ల రాములు, టి.మల్లేష్, యాదగిరి, రమాదేవి, శారద, నంద కిషోర్, సాయి భక్తులు, నిత్య విష్ణు సహస్ర పారాయణం కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

సంకల్ప యాత్రను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న అశోక్‌రెడ్డి

అచ్చంపేట రూరల్: విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు ప్రభారి ఎడ్ల అశోక్ రెడ్డి కోరారు. శనివారం పట్టణంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 27న పట్టణంలో బీజేపీ విజయ సంకల్ప యాత్ర నిర్వహిస్తునట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా కామారెడ్డి జాయింట్ కిల్లర్ కాటేపల్లి వెంకటరమణారెడ్డి పాల్గొంటారని వివరించారు. యాత్ర లింగాలలో ప్రవేశించి పట్టణంలో రోడ్డు షో తో ముగుస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధులు కట్ట సుధాకర్ రెడ్డి, సోలంకి శ్రీనివాసులు, పార్లమెంటు కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి, మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జ్ నరేందర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంగ్యా నాయక్, రేణయ్య, జగదీష్‌రెడ్డి, మండికారి బాలాజీ, ధర్మానాయక్, జానకి, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

మొక్కల పెంపకాన్ని వేగవంతం చేయండి

వెల్దండ: నర్సరీలల్లో పెంచుతున్న మొక్కలను నాణ్యతగా పెంచాలని ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బండోనిపల్లి, గుండాల గ్రామాల్లో నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు ఇచ్చిన టార్గెట్ ప్రకారం 10 వేల మొక్కలను పెంచాలన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా మొక్కలను పెంచి అందుబాటులో ఉంచాలన్నారు. ఎండతీవ్రతను తట్టుకునే విధంగా నర్సరీలపై గ్రీన్ మ్యాట్ వేయాలని సూచించారు.

సమీక్ష సమావేశం

మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో కూలీలందరికి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సునీత, ఇన్‌చార్జ్ ఏపీఓ ఈశ్వర్, కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్‌అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

మల్లురవికే ఎంపీ టికెట్ ఇవ్వాలి

నాగర్‌కర్నూల్: మల్లురవికి నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు హబీబ్, మార్కెట్ మాజీ చైర్మన్ వల్లభ్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి స్వగృహంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తల అభిష్టం మేరకు అధిష్టానం నిర్ణయం తీసుకోవాలని కోరారు. 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మల్లు రవి కృషి చేస్తున్నారని వివరించారు. ఆయన సేవలను గుర్తించి ఎంపీ టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీ మణెమ్మ, నాయకులు, రాంచందర్, నారాయణగౌడ్, రాములు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో మాట్లాడుతున్న నాయకులు

కొల్లాపూర్ రూరల్: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లు రవిని అధిష్టానం ప్రకటించాలని నాయకుడు రంగినేని జగదీశ్వరుడు అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు. శనివారం పట్టణంలోని కేఎల్‌ఐ అతిథి గృహంలో వారు విలేకరుల సమావేశంలో కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. సమావేశంలో రాము యాదవ్, కంటి శివన్న, పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ శనివారం విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, హెచ్ఎం వెంకటరమణ, తలకొండపల్లి ఎంపీపీ నిర్మల, దశరథ్ నాయక్, ఎస్ వెంకటేష్, షాహెద్, మల్లేష్, లింగం తదితరులు పాల్గొన్నారు.